క్లుప్తంగా

నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రణాళిక



సమావేశంలో పాల్గొన్న అధికారులు

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి నిరంతర విద్యుత్ సరఫరాపై అధికారులు వేసవి ప్రణాళిక రూపొందించారు. మంగళవారం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఎన్‌పీడీసీఎల్ ఖమ్మం సర్కిల్ ఎస్ఈ ఎ.సురేందర్, డివిజనల్ ఇంజనీర్ నంబూరి రామారావులు ఆస్పత్రి సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్‌తో రానున్న వేసవిలో విద్యుత్ అంతరాయాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈమేరకు 1980 కాలంలో వేసి విద్యుత్ లైన్లబదులునూతన సాంకేతిక విధానంలో లైన్లను ఆధునికీకరించాలని, పలుచోట్ల దెబ్బతిన్న కండక్టర్లను మార్చాలని నిర్ణయించారు. విద్యుత్ శాఖ ఏడీఈ యదగిరి, ఏఈ జి.వెంకన్న పాల్గొన్నారు.

గ్యాస్ పంపిణీకి అంతరాయం

కూసుమంచి: కూసుమంచిలోని ఇండేన్ గ్యాస్ పంపిణీకి అంతరాయం ఏర్పడింది. గ్యాస్ కంపెనీలో డెలివరీ బాయ్‌గా పని చేస్తున్న షేక్ నాగుల్‌మీరాను యజమాని విధుల నుంచి తొలగించగా.. మనస్థాపంతో గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ సోమవారం గ్యాస్ కార్యాలయానికి బంధువులు తాళం వేశారు. ఈ కారణంగా గ్యాస్ పంపిణీకి అంతరాయం ఏర్పడగా.. యజమానితో సంప్రదింపుల అనంతరం మంగళవారం సాయంత్రం మృతుడి బంధువులు వేసిన తాళాలు తీశారు.

పోస్టర్లు ఆవిష్కరణ

ఖమ్మంలీగల్: ఇటీవల మృతిచెందిన న్యాయవాది చల్లా శంకర్ సంతాప సభను ఈనెల 22న నిర్వహిస్తుండగా.. దానికి సంబంధించిన పోస్టర్లను మంగళవారం జిల్లా కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ బాధ్యులు ఆవిష్కరించారు. అనంతరం చల్లా శంకర్ మిత్రులు, సహచరులు చల్లా శంకర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరళ్ల శ్రీనివాస్, బిచ్చల తిరుమలరావు, వంజాకు లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, పట్టాభి, మేకల సుగుణరావు, విప్లవకుమార్, పావెల్, దండా సుధాకర్, రాములు, నరసింహారావు, లలిత, రవికుమార్, మల్లికార్జున్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం



శిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

తిరుమలాయపాలెం: మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వైరా వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ, కృత్రిమ గర్భధారణ పరీక్షలతో పాటు దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. సుబ్లేడు వీడీ డాక్టర్ ఎస్‌కె జానీ, గోపాలమిత్ర సూపర్‌వైజర్ కాజా నతికుద్దిన్, గోపాలమిత్రలు దరిపల్లి భాస్కర్, తూమాటి శ్రీను, సీహెచ్.మదార్, ఎన్.నాగేందర్, ఎం.వీరబాబు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	పుష్ప 2
వినోద	పుష్ప 2
సాయిరాం	మిస్ యూ
ఆదిత్య	పుష్ప 2
శ్రీనివాస	పాని
సినీ గెలాక్సీ	పుష్ప 2

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	3
వంకాయ	38		20
బెండకాయ	40	పాలకూర	3
పచ్చిమిర్చి	28		20
కాకర	34	చుక్కకూర	3
బోడ కాకర	120		20
బీర	58	తోటకూర	3
దొండ	44		20
పొట్లకాయ	48	గోంగూర	4
చిక్కుడు	48		20
గోరుచిక్కుడు	38	మెంతికూర	2
క్యాబేజీ	24		20
క్యాలీఫ్లవర్	35	కొత్తిమీర	1
ఆలుగడ్డ	36		40
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	48		25
క్యాప్సికం	60	-ఖమ్మం వ్యవసాయం	

ఇక ట్రాకర్ల వంతు..

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో డీజిల్ పక్కదారి పడుతోంది. చెత్త సేకరణ వాహనాలకు నెలకు రూ.30 లక్షల మేర ఇందన ఖర్చు వస్తుండడంతో అధికారులు పరేషాన్ అవుతున్నారు. అంత మేరకు ఖర్చు ఎందుకు వస్తుందని డీజిల్ వినియోగంపై పటిష్ట నిఘా పెట్టారు. గత రెండు నెలలుగా కమిషనర్ అభిషేక్ అగస్త్య, అసిస్టెంట్ కమిషనర్ అహ్మద్ షఫీఉల్లా డీజిల్ వినియోగాన్ని పర్యవేక్షించడంతో దాదాపు రూ.4 లక్షల మేర ఆదా అయింది. దీంతో నిఘా కొనసాగిస్తూ డీజిల్ పక్కదారి పడకుండా అడ్డుకట్ట వేయాలని నిర్ణయించారు.

– ఖమ్మంమయూరిసెంటర్



కేఎంసీ ఆవరణలో ఉన్న చెత్త సేకరణ ట్రాక్టర్లు (ఫైల్)

కేఎంసీలో పక్కదారి పడుతున్న డీజిల్

- ఇంధన ఆదాపై పకడ్బందీ చర్యలు
- చెత్త వాహనాలకు జీపీఎస్ ట్రాకర్లు
- దూరం ఆధారంగా టోకెన్లు
- రూ.4 లక్షలు వరకు ఆదా

టోకెన్లు జారీ..

కేఎంసీలో పారిశుద్ధ్య విభాగానికి సంబంధించి చెత్త సేకరణ వాహనాలతో పాటు జేసీబీలు, ఫాగింగ్ మిషన్లు, ఇతర వాహనాల్లో వాడే డీజిల్ ఖర్చును కేఎంసీ భరిస్తుంది. ఈ నేపథ్యాన వాహనాల వినియోగాన్ని బట్టి కేఎంసీ నుంచి డీజిల్ టోకెన్లు జారీ చేస్తుంది. పని చేసిన వాహనాలకే ఈ టోకెన్లు జారీ చేసి ఎంపిక చేసిన బంక్‌లో డీజిల్ కొట్టించాల్సి ఉంటుంది. అయితే పని చేస్తున్న వాహనాలకన్నా డీజిల్‌కు అయ్యే ఖర్చు అధికంగా అవుతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

డీజిల్ పక్కదారి..

కొంత మంది పారిశుద్ధ్య సిబ్బంది, వాహనాల డ్రైవర్లు, ఇతర సిబ్బంది కుమ్మక్కై డీజిల్ వినియోగాన్ని పక్కదారి పట్టిస్తున్నారన్న చర్చ జరుగుతోంది. గత నెల షెడ్‌లో నిరుపయోగంగా ఉన్న వాహనాలకు కూడా టోకెన్లు జారీ చేసి బిల్లులు పెట్టడంతో అధికారులు గుర్తించారు. దీంతో డీజిల్ వినియోగంపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయడంతో పాటు టోకెన్లు జారీ చేసే విభాగంలో ఔట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగించారు.

హడావిడిగా బిల్లులు..

కేఎంసీలో పారిశుద్ధ్య వాహనాల్లో వాడే ఇంధనానికి సంబంధించిన బిల్లులు పెట్టే విధానంపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. కేఎంసీ వాహనాలకు డీజిల్ పోసే బంక్ యజమానికి నెలకు ఒకసారి బిల్లులు చెల్లిస్తుంటారు. అయితే ఈ బిల్లులు పెట్టే అధికారులు మాత్రం ఏ నెల బిల్లు ఆ నెల పెట్టకుండా.. నెల రోజులు గడిచి మరుసటి నెల చివరిలో బిల్లులను సమర్పిస్తున్నారు. బంక్ యజమానికి ఒక నెలకు మాత్రమే కేఎంసీకి అప్పుగా డీజిల్ పోస్తుండగా.. కొంత మంది అధికారులు, సిబ్బంది కావాలనే రెండు నెలలు గడిచే వరకు కూడా బిల్లులు పెట్టకుండా కాలయాపన చేస్తున్నారని, దీంతో వాహనాలకు డీజిల్ కొట్టడం నిలిపివేసిన తర్వాత హడావిడిగా బిల్లులు పెట్టి అధికారులతో సంతకాలు చేయిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అధికారులు డీజిల్ ఖర్చు దుర్వినియోగం గుర్తించకుండా హడావిడిగా బిల్లులు పెట్టి సంతకాలు చేయించి చెక్కులను బంక్ యజమానికి అందజేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

జీపీఎస్ ట్రాకర్లు..

చెత్త సేకరణ, శానిటేషన్ విభాగానికి సంబంధించిన పారిశుద్ధ్య వాహనాల రాకపోకలు, అవి పని చేసే ప్రదేశాలు, తిరిగిన కిలోమీటర్లు, సమయం వంటివి గుర్తించేందుకు కేఎంసీ కమిషనర్ పటిష్ట చర్యలకు ఉపక్రమించారు. ఈ వాహనాలకు జీపీఎస్ ట్రాకర్‌లను ఏర్పాటు చేయించారు. వీటిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ట్రాకర్ ఆధారంగానే డీజిల్ టోకెన్లు ఇచ్చేలా ఆదేశాలు జారీ చేశారు. ట్రాకర్లు పని చేయని వాహనాలను వినియోగించొద్దని, అలాంటి వాహనాలకు డీజిల్ టోకెన్లు ఇవ్వొద్దని సిబ్బందిని ఆదేశించారు. అక్టోబర్‌లో రూ.28 లక్షల వరకు డీజిల్‌కు ఖర్చు అవ్వగా.. నవంబర్‌లో తీసుకున్న చర్యలతో రూ.4 లక్షల వరకు ఆదా అయినట్లు అధికారులు వెల్లడించారు. డీజిల్ ఆదాపై మరింత పటిష్ట చర్యలు తీసుకునేందుకు అధికారులు సమయత్తమయ్యారు.

ఒకే బంక్‌తో ఇబ్బందులు..

నగరంలో 60 డివిజన్లు ఉండగా.. కేఎంసీ, ప్రైవేట్‌కు చెందిన ట్రాక్టర్లు 64, స్వచ్ఛ ఆటోలు 84, జేసీబీలు 3, వీటితో పాటు డీఆర్‌ఎఫ్ వాహనాలు, సక్షన్ మిషన్, వాటర్ ట్యాంకర్లు 10, డోజర్ మరికొన్ని వాహనాలు ఉన్నాయి. వీటికి కేఎంసీ ఆధ్వర్యాన రామన్నపేట ప్రాంతంలో ఉన్న బంక్‌లో డీజిల్ పోయిస్తుంటారు. ప్రతీ రోజు చెత్త సేకరణ చేసే వాహనాలకు టోకెన్ జారీ చేసిన మరునాడు బంక్‌కు వెళ్లి డీజిల్ కొట్టించుకోవాల్సి ఉంది. ఈ వాహనాలన్నీ ఒకే బంక్‌లో డీజిల్ కొట్టిస్తుండడంతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నట్లు తెలుస్తోంది. అల్లీపురంలో చెత్త సేకరించే వాహనాలు ఉదయం కేఎంసీ నుంచి రామన్నపేట వెళ్లి డీజిల్ కొట్టించుకుని మళ్లీ అల్లీపురం వరకు వెళ్లే సరికి ఇంధనం ఖర్చు ఎక్కువవడంతో పాటు సమయం వృథా అవుతుందనే చర్చ ఉంది. ప్రకాశ్‌నగర్, బల్లేపల్లి, గొల్లగూడెం ప్రాంతాల వాహనాలు రామన్నపేట వరకు వెళ్లాలంటే అధనంగా డీజిల్ ఖర్చు పెరుగుతుందనే వాదనలు ఉన్నాయి. నగరానికి నాలుగు వైపుల బంక్‌లకు డీజిల్ పోసే అనుమతులు ఇస్తే ఇంధన ఖర్చు తగ్గుతుందని పేర్కొంటున్నారు.

దూరం ఆధారంగా..



చెత్త సేకరణ చేసే ప్రతీ వాహనానికి జీపీఎస్ ట్రాకర్ ఏర్పాటు చేశాం. ఇక నుంచి వాహనాలు తిరిగే దూరాన్ని ఆ ట్రాకర్ ద్వారా పరిశీలించవచ్చు. తిరిగిన దూరానికే డీజిల్ టోకెన్లు మంజూరు చేస్తాం. జీపీఎస్ ట్రాకర్ లేని వాహనాలకు టోకెన్లు ఇవ్వొద్దని చెప్పాం.

– అభిషేక్ అగస్త్య, కేఎంసీ కమిషనర్

అంబేడ్కర్ విగ్రహానికి వినతి

కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన



ఖమ్మంలో నిరసన తెలుపుతున్న నాయకులు



కామేపల్లి: అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- ఖమ్మంమయూరిసెంటర్: రైతన్నలపై కక్ష సాధింపులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మారాలని, గిరిజన రైతులకు న్యాయం చేయాలని, లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి సంకెళ్లు వేయడం సిగ్గుచేటని పేర్కొంటూ బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఖమ్మంలోని జెడ్పీసెంటర్‌లో నిరసన చేపట్టారు. పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యాన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య హాజరై మాట్లాడారు. రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం వహిస్తున్న మొండివైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దాదే అమృత, మక్బూల్, పల్లా రోస్ లీనా, దండా జ్యోతి అయ్యప్పరెడ్డి, బుర్రి వెంకట్, నాయకులు నాగేశ్వరరావు, కన్నం ప్రసన్న, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, తెలంగాణ ఉద్యమకారులు రామ్మూర్తి, రఘునాథపాలెం మండల అధ్యక్షుడు వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.
- కామేపల్లి: లగచర్ల రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై నిరంకుశ, అమానవీయ, అణచివేత విధానాలకు నిరసనగా మంగళవారం మండల బీఆర్ఎస్ నాయకులు కామేపల్లిలోని బీ.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. లగచర్ల రైతాంగాన్ని కాపాడాలనే ఉద్దేశంతో వినతిపత్రం అందించినట్లు నాయకులు తెలిపారు. నాయకులు అంతోటి అచ్చయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు, మూడ్ కృష్ణప్రసాద్‌నాయక్, సామా మోహన్‌రెడ్డి, కాత్రాల రాంబాబు, ఆదూరి ప్రసాద్, ముత్యం రామకృష్ణ, రాజునాయక్, నరసింహారావు, శంకర్, రవి, శ్రీనివాస్, రాంబాబు, హేమ్లా నాయక్, చందు తదితరులు పాల్గొన్నారు.
- ఖమ్మంరూరల్: రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మండలంలోని తల్లంపాడులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు మాట్లాడగా.. అనారోగ్యంతో ఉన్న రైతుకు బేడీలు వేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం నాయకులు ఉన్నం బ్రహ్మయ్య, వేముల వీరయ్య, ముత్యం కృష్ణారావు, ఎండపల్లి రవి, మట్టా వెంకటేశ్వరరావు, గుడిబోయిన దరగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపుపై అవగాహన

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని సంక్షేమ భవన్‌లో తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టీజీ రెడ్‌కో) ఆధ్వర్యంలో మంగళవారం ఇంధన పొదుపుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ జి.మహేందర్‌రెడ్డి ఇంధన పొదుపు ఆవశ్యకతను వివరించారు. ఈనెల 20 వరకు ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఎస్ఈ ఎం.హేమలత, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది, టీజీ రెడ్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

'సంక్షేమ పాఠశాలలు సంక్షోభంలోకి..'

రఘునాథపాలెం: సంక్షేమ గురుకుల పాఠశాలలు సంక్షోభంలోకి కూరుకుపోయాయని, తక్షణమే గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రఘునాథపాలెంలోని గురుకుల బాలికల పాఠశాలను ఏఐఎస్ఎఫ్ఐ జిల్లా సమితి ఆధ్వర్యాన నాయకులు సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అలాగే విద్యారంగంపై సమీక్షా నిర్వహించకుండా ప్రభుత్వ విద్య ఎలా బలోపేతం అవుతుందని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని కారణంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు రోడ్లపై ఆందోళన బాట పడుతున్నారు. దీనిపై ముఖ్యమంత్రి బాధ్యత వహించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, లేకుంటే అఖిల భారత విద్యార్థి సమాఖ్య విద్యార్థి ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు నాగుల్‌మీరా, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా నాయకులు మనోజ్, వంశీ, రోహిత్, రాజు, సాయి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



భోజనాన్ని పరిశీలిస్తున్న నాయకులు

దివ్యాంగులకు శిక్షణా తరగతులు ప్రారంభం

నేలకొండపల్లి: ఎస్‌జీఆర్ ఫౌండేషన్ సహకారంతో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ, ఎన్ఆర్‌డీఎస్ ఎనేబుల్ ఇండియా సంస్థ సంయుక్త ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన దివ్యాంగుల వ్యాపార వృత్తి నైపుణ్య శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతులను ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు ప్రారంభించి మాట్లాడుతూ.. దివ్యాంగులు వ్యాపార వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలని, అందుకు బ్యాంకులు అందించిన రుణాలను సద్వినియోగం చేసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో కే.వీ.రెడ్డి, చెరువు నరసింహారావు, కొంగర నారాయణరావు, పీ.వీ.చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎంఈకి 'హార్వెస్ట్' విద్యార్థుల ఎంపిక

ఖమ్మంసహకారనగర్: గణితంలో విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు అమెరికన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ ఆధ్వర్యాన ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఎగ్జామ్‌లో తమ విద్యార్థులు ప్రతిభ కనపరిచి రెండో రౌండ్ ఏఐఎంఈ (అమెరికన్ ఇన్విటేషన్ మ్యాథ్స్ ఎగ్జామ్)కు ఎంపికయ్యారని హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్.పార్వతీరెడ్డి తెలిపారు. ఎస్‌కె.రియాన్ అరాఫత్, టి.శ్రీజిత్, కె.రిషిత్, ఎన్.రుష్మేంద్రమణి, ఎం.జయరాంలు రెండో రౌండ్‌కు ఎంపికయ్యారని పేర్కొంటూ మంగళవారం వారిని అభినందించారు. కార్యక్రమంలో ఐఐటీ బ్రాంచ్ ఇన్‌చార్జ్‌లు జి.ఉమామహేశ్వరరావు, కె.నాగరాజు పాల్గొన్నారు.

'సర్వజ్ఞ' విద్యార్థుల ప్రతిభ

ఖమ్మంసహకారనగర్: సీఎం కప్ పోటీల్లో భాగంగా ఈనెల 11 నుంచి 13 వరకు నిర్వహించిన అండర్ 14, అండర్ 17 టేబుల్ టెన్నిస్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని సర్వజ్ఞ పాఠశాల డైరెక్టర్ నాగేంద్ర కుమార్ తెలిపారు. పోటీల్లో జి.చార్విక్, షేక్ ఫజిల్ మొదటిస్థానంతో బంగారు పతకాలు గెలుచుకున్నారని పేర్కొంటూ క్రీడాకారులను అభినందించారు. పాఠశాల డైరెక్టర్ కె.నీలిమ రాష్ట్రస్థాయిలో బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను అభినందించారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

కామేపల్లి: ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు నాగమల్లేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను ఆయన కోరారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు నల్లమోతు శ్రీనివాసరావు, జక్కుల వెంకటేశ్వర్లు, నరసింహారావు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల అరెస్టుకు నిరసన



నేలకొండపల్లి: ఆందోళన చేస్తున్న పంచాయతీ కార్మికులు

- ఖమ్మంఅర్బన్: గ్రామ పంచాయతీ కార్మికులకు నెలవారీ జీతాలు సక్రమంగా ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యాన మంగళవారం చేపట్టిన హైదరాబాద్‌లోని చలో ఇందిరాపార్క్ సభకు వెళ్లకుండా జీపీ నాయకులను బైండ్ ఓవర్ చేయడం దారుణమని టీయూసీఐ జిల్లా కార్యదర్శి జి.రామయ్య అన్నారు. ఈమేరకు టీయూసీఐ నగర కమిటీ ఆధ్వర్యాన నగరంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అవలంబించిన బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వెళ్తుందని విమర్శించారు. అక్రమంగా అరెస్ట్ చేసిన కార్మికులను విడుదల చేసి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేకుండా రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ నగర అధ్యక్షుడు మొలకలపల్లి లక్ష్మీనారాయణ, నగర కార్యదర్శి కొయ్యల శ్రీనివాస్, నాయకులు బి.రమేష్, శంకర్, రమేష్, వీరయ్య, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- తిరుమలాయపాలెం: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు జీపీ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడంతో కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యమిస్తుంటే అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు తమ్మిడి హన్మంతరావు, సోమనపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం తిరుమలాయపాలెంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంగళవారం తిరుమలాయపాలెంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అరెస్టు చేసిన కార్మికులనువెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.
- నేలకొండపల్లి: గ్రామ పంచాయతీ వర్కర్లను హైదరాబాద్‌కు వెళ్లకుండా ఇళ్లకు వచ్చి అరెస్ట్ చేయడం సరికాదని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పగిడికత్తుల రామదాసు అన్నారు. మంగళవారం సభకు వెళ్తున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా ఉద్యమాలను నిర్బంధాలతో ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రహీముతుల్లా, పి.బాబు, వీరబాబు, జిల్లపల్లి వీరబాబు, బుచ్చిరాములు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులకు..

ఖమ్మంమయూరిసెంటర్(ఖమ్మం మామిళ్లగూడెం): విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని పీడీఎస్‌యూ, ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల అధ్యక్షుడు వినయ్, సహాయ కార్యదర్శి సాధిక్‌లు ఆరోపించారు. ఈమేరకు మంగళవారం ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాల గేటు ఎదుట నిరసన వ్యక్తం చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి తమ విద్యార్థి సంఘ నాయకులను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అక్రమంగా పోలీస్ స్టేషన్లలో నిర్బంధిస్తూ, అప్రజాస్వామికంగా, నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని, అక్రమంగా అరెస్ట్ చేసిన నాయకులందరినీ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు అన్వేష్, శ్రీను, అశోక్, నరేష్, గణేష్, అనిల్, లక్ష్మణ్, ప్రసాద్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ఆరోగ్య విజ్ఞానాన్ని అందరికీ అందించాలి



మాట్లాడుతున్న సీఎంఓ రాజశేఖర్

ఖమ్మంఅర్బన్: ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్య విజ్ఞానాన్ని అందరికీ అందించాలని స్కూల్ హెల్త్ ప్రోగ్రాం జిల్లా నోడల్ అధికారి, సీఎంఓ యలగందుల రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా మహిళా ప్రాంగణంలో స్కూల్ హెల్త్ అండ్ వెల్నెస్ ప్రోగ్రాం(ఎస్‌హెచ్‌డబ్ల్యూపీ)పై గత రెండు రోజుల పాటు నిర్వహించిన జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్ల శిక్షణ శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ లక్ష్యాలను ఆయన వివరించారు. ఈ శిక్షణను మరింత మెరుగ్గా అమలు చేయడానికి ఏమైనా సందేహాలు తలెత్తినా లేదా తగిన సూచనలు, సలహాలు తనకు నేరుగా తెలపాలని, దీన్ని జిల్లా లేదా డివిజన్ స్థాయి వరకు తీసుకెళ్లాలని సీఎంఓ కోరారు. వైద్య, ఆరోగ్యశాఖ, విద్యాశాఖ సంయుక్తంగా పాఠశాల స్థాయి నుంచి దీనిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏఎంఓ కె.రవికుమార్, స్టేట్ రిసోర్స్ పర్సన్లు డాక్టర్ చందన, డాక్టర్ స్రవంతి, డాక్టర్ బాలకృష్ణ, పెసర ప్రభాకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, డాన్ బాస్కో, డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

'రెండు నెలల్లో ఇద్దరు రైతుల ఆత్మహత్య'

రఘునాథపాలెం: మండలంలోని కోటపాడు గ్రామంలో అప్పులు భారంతో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు గునిపిన్ని భూపతిరావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం రైతు కుటుంబాన్ని తెలంగాణ రైతు సంఘం నాయకులతో కలిసి పరామర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భూపతిరావు బ్యాంక్‌లో చేసిన అప్పులను రద్దు చేయాలని, ప్రైవేట్ అప్పుల చెల్లింపునకు ఆర్థిక సహకారం అందించాలని కోరారు. ఖమ్మం నియోజకవర్గంలో గత రెండు నెలల్లోనే ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి నెలకొందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి పంటలకు క్వింటా రూ.20 వేలు నిర్ణయించి ప్రభుత్వ సంస్థలు ద్వారా కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్, సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్‌రెడ్డి, జైపాల్, రాజేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

'చలో రాజ్‌భవన్'ను జయప్రదం చేయండి

ఖమ్మంవన్‌టౌన్: హైదరాబాద్‌లో నేడు(బుధవారం) నిర్వహించే చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అమెరికాలో గౌతమ్ అదానిపై వచ్చిన ఆర్థిక అవకతవకలు దేశ వ్యాపార, ఆర్థిక రంగాలను దెబ్బతీశాయని, మణిపూర్‌లో అల్లర్లు, విధ్వంసాలు జరిగినా మోదీ సందర్శించపోవడాన్ని నిరసిస్తూ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఈ మేరకు కార్యకర్తలు, నాయకులు భారీగా తరలిరావాలన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మంరూరల్/ఖమ్మంవన్‌టౌన్/ఖమ్మంఅర్బన్: రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారులకు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. రూరల్ మండలంలో 54మంది లబ్ధిదారులకు గాను రూ.15,89,500, తిరుమలాయపాలెం మండలంలో 35 మంది లబ్ధిదారులకు రూ.13,43,000 కలిపి మొత్తం 89 మంది లబ్ధిదారులకు రూ.29,32,500 విలువ గల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరు హరినాథ్‌బాబు, మద్దినేని స్వర్ణకుమారి, మాజీ ఎంపీపీ మంగీలాల్ హుస్సేన్, భూక్యా సురేష్‌నాయక్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు నగరంలోని 8వ డివిజన్ లబ్ధిదారులు భూక్యా శ్రావణికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును కార్పొరేటర్ లకావత్ సైదులునాయక్ అందించారు.

స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాలు..



పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

కూసుమంచి: పాలేరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన వందమంది విద్యార్థులకు గ్రామానికి చెందిన శీలం వెంకటయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు రామకృష్ణ స్పోకెన్ ఇంగ్లిష్ పుస్తకాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంగ్లిష్‌లో విద్యార్థులకు ప్రతీ సోమవారం పరీక్ష నిర్వహించి ప్రతిభ చూపిన వారికి అంబేడ్కర్ జయంతి రోజు బహుమతుల్లో భాగంగా సైకిల్ అందిస్తామన్నారు. అనంతరం రామకృష్ణను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

కామేపల్లి: మండలంలోని సాతానిగూడెం గ్రామంలో మండల పాస్టర్ల ఫెలోషిప్ అధ్యక్షుడు దొడ్డిగర్ల ప్రభుదాస్ ఆధ్వర్యాన మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి పాల్గొన్ని కేక్ కట్ చేయగా.. వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపాటి సత్యనారాయణ, కోలా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.